బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి

నిమ్స్‌లోబా ధితులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లికృష్ణారావు

కొల్లాపూర్, డిసెంబర్ 29 : హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న కొల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురని శుక్రవారం ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లికృష్ణారావు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి ఆరోగ్యపరి స్థితులనుడా క్టర్లను అడిగి తెలుసుకున్నారు.

విద్యాసంకల్ప అవార్డు అందజేత

కల్వకుర్తి, డిసెంబర్ 29 : పట్టణానికి చెందిన వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేశ్‌బాబును విద్యాసంకల్ప అవార్డు వరించింది. అవార్డును రమేశ్ బాబుకు వాసవీక్లబ్ గవర్నర్ రామకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో రమేశ్, ప్రవీణ్, మనోహర్, శంకర్, శ్రీనివాసులు,ఆ ంజనేయులు, అశోక్, శ్రీధర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

లోకసభ ఎన్నికల కోసమే ఆరు గ్యారెంటీల హడావుడి

వెల్దండ, డిసెంబర్ 29 : రాబోయే లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రభుత్వం 6 గ్యారెంటీల హడావుడి చేస్తుందని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు యాదగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల్లో యువవికాసం ఎక్కడపోయిందని ప్రశ్నించారు. తుక్కుగూడ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన యువవికాసం హామీ ఏమైందన్నారు. సమావేశంలో బొల్లంపల్లి ఉపసర్పంచ్ రాజు నాయక్‌తది తరులుఉ న్నారు.

'తొలిమెట్టు' సమర్థవంతంగా అమలు చేయాలి

తెలకపల్లి, డిసెంబర్ 29 : అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతి, తొలిమెట్టు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎంఈవో చంద్రుడు హెచ్ఎంలకు సూచించారు. శుక్రవారం తెలకపల్లి, లింగాల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల అమల్లో విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ పరీక్షల వివరాలను పాఠశాలల వారీగా అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చారకొండ, డిసెంబర్ 29 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులు వెంకటమ్మ, కేతావత్ బిచ్చాని, గ్యార మొగులమ్మలకు డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరి శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, నాయకులు వెంకటయ్యగౌడ్, కుకుడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల సంబురాలు

కొల్లాపూర్, డిసెంబర్ 29 : సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించడంపై కొల్లాపూర్ పట్టణంలో శుక్రవారం సీపీఐ,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్ఎండీ ఫయాజ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తప్పెట కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

కొల్లాపూర్, డిసెంబర్ 29 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ రెండు,మూడో సంవత్సరం పరీక్ష కోసం జనవరి 17వ తేదీవరకు ఫీజు చెల్లించాలని ఓపెన్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఫిబ్రవరి 16నుంచి మార్చి 2వ తేదీ వరకు ఉంటాయని పేర్కొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కొల్లాపూర్, డిసెంబర్ 29: మండలంలోని వెన్నచర్ల హైస్కూల్‌లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్ మాట్లాడుతూ సేవా బావంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించామన్నారు. కార్యక్రమంలో సుబ్బయ్య, ఎంపీటీసీ రవికుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ బాలస్వామి,ఆంజనేయులుపాల్గొన్నారు.

భార్యను వేధించిన భర్తపై కేసు నమోదు

ఉప్పునుంతల,డిసెంబర్ 29: భార్యను వేదించిన భర్త అతనికి సహకరిస్తున్న మరో ఐదుగురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని తాడూర్ గ్రామానికి చెందిన భవాని (25)కు బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన అర్థం కోటీశ్వర్‌తో 5 ఏండ్ల కిందట వివాహం జరిగింది. పెండ్లి సమయంలో వర కట్నం కింద 5 తులాల బంగారం, రూ.20 లక్షల నగదు ఇచ్చారు. అయితే గత సంవత్సరం భవానికి మగ బిడ్డపుట్టి 70 రోజుల అనంతరం చనిపోయాడు. అప్పటి నుంచి భర్త కోటీశ్వర్, ఆడపడచులు జగతమ్మ, అనసూయ, శ్రీదేవీ, జ్యోతి అత్త భాగ్యమ్మ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని భవాని ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 29 : పట్టణంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాములు నాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అధేవిధంగా ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు వచ్చే నెల 15లోపు ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

రేపు ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 29 : ఈ నెల 31న ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం ప్రముఖ రచయిత్రి సామాజిక ఉద్యమ కారిని డాక్టర్.వినోదిని మాదాసుకు అవార్డు ప్రదానం చేస్తున్నట్లు పురస్కార కమిటీ చైర్మన్ ఎదిరెపల్లి కాశన్న ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని విండో సమావేశ హాల్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ చింతకింది కాశీం హాజరవుతున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజాపాలనకు వినతుల వెల్లువ..

- బారులు తీరడంతో ప్రజలు అవస్థలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

ఉప్పునుంతలలో దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఊర్కొండ, డిసెంబర్ 29 : ప్రజాపాలనలో భాగంగా రెండోరోజు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని గుడిగాన్‌పల్లిలో నిర్వహించిన ప్రజాపాలన 6 గ్యారెంటీల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత, మాదారం సర్పంచ్ నికిల్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, డిసెంబర్29 : అ ర్హులంతా ఆరు గ్యారంటీలను సద్వినియో గం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కంసానిపల్లిలో స ర్పంచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఆరుగ్యారెంటీల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని అధికారులే మీ గ్రామాలకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీధర్‌జీ, తహసీల్దార్ తబితా రాణి, ఎంపీడీవో లక్ష్మణ్‌రావు, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీలు ప్రతాప్‌రెడ్డి, మంత్రియా నాయక్, ఎంపీవో నారాయణ పాల్గొన్నారు.

పథకాలు అమలు చేస్తాం

వెల్దండ, డిసెంబర్ 29 : పేదప్రజల కోసమే 6 గ్యారెంటీ పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అల్లంతోట బావితాండ సర్పంచ్ కుమార్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోతేపల్లి, అల్లంతోట బావితాండ, గుండాల గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, ఎంపీఎం రాములునాయక్ ఉన్నారు.

ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

వంగూరు, డిసెంబర్ 29 : ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాల కోసం ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని డిండిచింతపల్లి, ఉప్పల్‌పహాడ్, వెలుమలపల్లి, సర్వారెడ్డిపల్లి తండా గ్రామాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈవో శంకర్‌నాయక్, డీటీ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, డిసెంబర్ 29 : ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలుచేసేందుకు అభయహస్తం దరఖాస్తులను రెండో రోజులుగా అర్హులనుంచి స్వీకరిస్తున్నారు. మున్సిపాలిటీతో పాటు గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అధికారులు దరఖాస్తులను తీసుకున్నారు. పట్టణంలో 13 వార్డు వాసవీ నగర్‌లో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ భోజిరెడ్డి పత్రాలను పరిశీలించారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, డిసెంబర్ 29 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ని గ్రామ పంచాయతీల్లో అర్హుల నుంచి ప్రజాపాలన ద రఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతున్నది. శుక్రవారం బీకె తిర్మలాపూర్, దోమలపెం ట గ్రామాల్లో ఎంపీడీవో రామ్మోహన్, ఎమ్మార్వో శ్రీకాంత్ పదర మండలంలోని ఉడిమిళ్ల, చెన్నంపల్లి గ్రా మాల్లో ఎంపీవో నర్సింహులు, అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు రహీం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో

కొల్లాపూర్, డిసెంబర్ 29 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సభావట్ భోజ్యా నాయక్, జెడ్పీటీ సీ జూపల్లి భాగ్యమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని కుడికిళ్లలో సర్పంచ్ జంగం జ్యోతిరాము అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీ కాంత్, ఎంపీడీవో చెన్నమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు పాల్గొన్నారు. అలాగే ఎల్లూరులో ఎంపీవో మనోహర్ పర్యవేక్షణలో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

తోటపల్లిలో పత్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

ఊర్కొండలో లబ్ధిదారులకు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

తాడూరులో..

తాడూరు, డిసెంబర్ 29 : ఆరు గ్యారెంటీలపై ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారు. శుక్రవారం యాదిరెడ్డిపల్లి, ఐతోల్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు నేరుగా వచ్చి ఫిర్యాదులు చేసుకోవచ్చన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 29 : మండలంలోని సిద్దాపూర్, మన్నెవారిపల్లి, పద్మారంతండా, మార్లపాడుతండా, పల్కపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామస భలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారులు ఎంపీడీవో మధుసూదన్ గౌడ్, తహసీల్దార్ పాండునాయక్,ఎంపీవో వెంకటయ్యల ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సిద్దాపూర్ సర్పంచ్ కవిత పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 29 : మండలంలోని బిజినేపల్లి, పాలెం, ఖానాపూర్, వసురాంతండా, గంగారం గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దరఖాస్తులు చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య నాగరాజు, సీతారాం ఉన్నారు.

లింగాలలో..

లింగాల, డిసెంబర్ 29: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీల్లోని పథకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని జీలుగుపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ బాలమణి పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, డిసెంబర్ 29 : ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల్లోని సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నల్లబోతుల గోపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరు, గోప్లాపురం గ్రామాల్లో తాసిల్దార్ జమీల్, ఎంపీడీవో రామయ్య ఆధ్వర్యంలో గ్రామ సభల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 29: ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెన్నచర్ల, చంద్రకల్, సాతాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు ఆయన ముఖ్య తిథిగా హాజరై మాట్లాడరాఉ. కార్యక్రమంలో జెడ్పీటీసీ గౌరమ్మ, ఎంపీడీవో కృష్ణయ్య, సర్పంచులు రాధ అధికారులు పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, డిసెంబర్ 29 : మండలంలోని తుమ్మెన్‌పేట, గట్టుతుమ్మెన్ గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, తహసీల్దార్ సలీమొద్దీన్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను కార్యక్రమంలో ఎంపీవో చంద్రశేఖర్, ఏఈలు సుధాకర్‌రావు, శ్రీనివాసులు, సర్పంచులు తిరుపతిరావు, నాగరాజు, ఉపసర్పంచులు సురేశ్, వెంకటమ్మ గంగయ్య, వైస్ఎంపీపీ నారాయణ, ఎంపీటీసీ సురేందర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 29 : మండలంలోని తోటపల్లి, రఘుపతిపేట గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు వెల్లువిరిసాయి. రెండోరోజు రఘుపతిపేట గ్రామంలో 592, తోటపల్లిలో 390 దరఖాస్తులను అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీకరించారు. తోటపలి, రఘుపతిపేట గ్రామాలోని ప్రజాపాలన కార్యక్రమాలను డీఆర్‌డీవో నర్సింగ్‌రావులు పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడి వసతులను పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలకు దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద ఉచితంగా అందిస్తారని జిరాక్స్‌ల కోసం బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో ఆంజనేయులు సర్పంచ్‌లు శ్రీలత, రేణుక,ఎంపీవో దేవేందర్, ఏవో శ్రీలత తదితరులు ఉన్నారు.

ఉప్పల్‌పహాడ్‌లోద రఖాస్తులుసీ్వకరిస్తున్నజెడ్పీటీసీకేవీ ఎన్‌రెడ్డి

కల్వకుర్తిలోద రఖాస్తులనుఅం దజేస్తున్న జనార్దన్‌రెడ్డి

కుడికిళ్లలోద రఖాస్తులనుసీ్వకరిస్తున్నఎం పీపీ,జెడ్పీటీసీ,అధికారులు

ఎన్నికల ఖర్చుల వివరాలను అందజేయాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్, అబ్జర్వర్ బేరా రాంచౌదరి

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్, బేరా రాంచౌదరి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 29 : జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అకౌంట్స్ వివరాలను భారత ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచి హార్డ్ కాపీలను విధిగా సమర్పించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎన్నికల అబ్జర్వర్ బేరా రాంచౌదరిలు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరారాం చౌదరితో కలిసి కలెక్టర్ ఉదయ్‌కుమార్ శుక్రవారం ఎన్నికల్లో ఖర్చు చేసిన తుది అకౌంట్స్ వివరాల సమర్పణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించాల్సిన పూర్తి బాధ్యత పోటీ చేసిన అభ్యర్థులపైనే ఉంటుందని తెలిపారు. సమావేశంలో శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ అధికారి శ్యాంబాబు, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రాంరెడ్డి, ఏవో చంద్రశేఖర్ ఉన్నారు.

ప్రజాపాలన పకడ్బందీగా నిర్వహించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 29 : సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టంలో పలు మున్సిపాలిటీలో పర్యటించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి అధికారులు తీసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించారు. 9,13,19,21 వార్డుల్లో లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో అర్హులైన మహిళలకు రూ.2,500లు అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు సహాయం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని కల్వకుర్తి మార్కెట్ కమిటీ సెక్రటరీ భగవంతు, సూపర్‌వైజర్ విజయభాస్కర్ రావు, ఉద్యోగులు వెంకటయ్య, రాంచందర్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి మల్లఖంబ్ టోర్నమెంట్ ప్రారంభం

చారకొండ, డిసెంబర్ 29 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో 67 వ రాష్ట్ర స్థాయి మల్లఖంబ్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఎస్సై రవిగౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్‌లు ప్రారంభించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని వారు చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికైన వారు జనవరి 8నుంచి 12 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్జయినిలో నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. క్రీడల్లో వివిధ జిల్లా నుంచి విద్యార్థి, విద్యార్థులు వచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం యాదగిరి, పీఈటీలు అంజయ్య, వెంకటస్వామి, నిరంజన్, సామరమేశ్, ప్రసాద్‌గౌడ్, పురణ్‌చంద్, మోహన్‌లాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడలు ప్రారంభోత్సవంలో ఎస్సై రవిగౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్

నేడు డయల్ యువర్ డీఎం

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డయల్ యువర్ డీ ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం దేవరాజు ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226288కు సంప్రదిం చాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

కొల్లాపూర్,డిసెంబర్ 29: పట్టణంలోని 17వ వార్డులో నెలరోజులుగా తాగునీటి సమస్యను కౌన్సిలర్ కృష్ణమూర్తి శుక్రవారం పరిష్కరించారు. మిషన్‌భగీరథ నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని రప్పించి దెబ్బతిన్న పైప్‌లైన్‌ను మరమ్మతులు చేయించి మిషన్‌భగీరథ తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.

ఆర్థికసాయం అందజేత

తాడూరు, డిసెంబర్ 29 : మండలంలోని చర్లఇటిక్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆంజనేయులు మృతి చెందారు. విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి బీఆర్ఎస్ నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

చారకొండ, డిసెంబర్ 29 : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని వెల్దండ సీఐ సోమ నర్సయ్య హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. కేసులను పెండింగ్‌లో ఉంచుచొద్దని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్సై రవి గౌడ్‌కు సూచించారు. అదేవిధంగా శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

మహిళ ఆత్మహత్య కేసులో.. వ్యక్తికి ఐదేండ్ల జైలుశిక్ష

- రూ.20వేల జరిమానా
- అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 29 : జిల్లాలోని బల్మూరు మండలం మంగళకుంటపల్లి గ్రామానికి చెందిన అనుపటి అనూష(21) యువతిని మాయమాటలు చెప్పి మోసగించి రెండోవివాహం చేసుకొని ఇంటికి తీసుకెళ్లకపోడంతో పెద్దల సమక్షంలో తోలుకొని పోవడానికి నిరాకరించడంతో అనూష మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటనకు బాధ్యుడైన మహేశ్‌కు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ శుక్